# 7

# యేసు ప్రభువు ఏవిధంగా మరణించాడు?

యేసు మరణం బైబిలు సందేశం అంతటిలో కేంద్రీకృతమైయున్నది. తర్వాత ఆయన ఉనికి గురించిన ఒక దృఢమైన చారిత్రాత్మక వాస్తవమైయున్నది, మనం గమనించిన రీతిగా ఆయన పొంతి పిలాతు అధికారంలో, యూదుల అధికారం క్రింద సిలువ మరణం పొందివున్నాడు. అందువల్ల ఆయన మరణం గురించి మనమేమి తెలుసుకొనివున్నాము? సిలువ వేయబడుట అనగానేమి? ఈ చారిత్రాత్మక ప్రశ్నలకు జవాబు మనం ఇవ్వాలంటే, ఒక ప్రక్క బైబిల్‌నుండి, మరొక ప్రక్క యితర ఆయా యితర మూలాధారాలనుండి చెప్పగలం.

## ఎంతో బాధ మరియు భయంకరత్వం

మెల్ గిబ్‌సన్ 2004వ సంవత్సరంలో తీసిన సినిమా *The Passion of the Christ* అనే దాంట్లో ఈ సిలువ మరణాల యొక్క భయంకరత్వాన్ని ఎంతో అనుషికమైన సిలువ శిక్షలు గూర్చి ఎంతో వివరంగా వ్రాయడం జరిగింది. ప్రేక్షకులెందరో ఈ యొక్క సినిమాలో చిత్రీకరించి చూపబడిన అల్లరి గూర్చి ఫిర్యాదు చేశారు. ఈ సిలువ గూర్చినటువంటి వివరాలను అనేక సంవత్సరాలనుండి పఠించినవాడుగా, నా ప్రత్యుత్తరం, "నేను ఇంతకంటే ఏమి ఆశించాలి?" అని ఉంటుంది. యేసు మరణాన్ని గురించి మనం గ్రహించగల వివరణను ఇది కొద్దిగా మాత్రమే వివరిస్తున్నదని నేను ఊహించుకుంటున్నాను.

ఈ సిలువ మరణ శిక్ష, దానిలోని వేదన గురించి రోమీయులు కనుగొనలేదు గాని, వారు దాన్ని "స్థిరపరచారు" (ఇటువంటి మర్మమైన కృత్యాన్ని "నిఘూడంగా" ఒకరు వివరించినట్ల యితే). అనాధిగా, ఆచారపరంగా ఎదిరించబడిన శత్రువుల దేహాలు ఒక పొడగాటి పదునైన కర్రల మొనలపైన గుచ్చి గాలిలో పైకెత్తేవారు. అది జంతుజాలలను, మరియు పంచకృతులకు బాహాటంగా వేడుకగా కనపర్చేవారు. తద్వారా జయించిన వాని విజయానికి సంకేత దృశ్యం ఇది. తరువాత, సజీవంగా ఉండగానే వారిని కొరతవేయుటను ఎవరో ప్రవేశపెట్టారు. తర్వాత రోమీయులు భయంకరమైన విధానమును ఉపయోగించారు. సిలువ వేయుట ద్వారా లేక నిందితులను మ్రానుకో లేక సిలువకో నిర్బంధించి మరణ బాధను పెంచి శిక్షించేవిధంగా దీనిని నవీకరించారు. ("బాధ" pain, అనే ఆంగ్ల పదము *ex - crucis* - "సిలువనుండి" అనే లాటిన్ పదమునుండి వచ్చింది.)

ఈ సిలువ మరణాన్ని ఏ విధముగా అమలు చేశారంటే, విభ్రాంతి కలిగించటం, రోగ భరితున్ని చేసి, నిస్సాహాయస్థితులనుండి మరణ ముగ్దులుగా చేసేవారు, సిలువ మరణం అనేది వెంటనే మరణాన్ని కల్గించేది కాదు. దోష శిక్షకునిగా చేసి కొయ్యకు నిర్బందిగా చేసేవారు. మనికట్టు ఎముకల గుండా చెక్కలను అటుఇటు దూర్చి కొయ్యకు బంధించేవారు, చేతులకు మేకులు కొట్టేవారు. ఎముకల మధ్య మేకులను జాగ్రతగా దింపేవారు. తద్వార సిలువశిక్షను అనుభవిస్తున్నవాడు శరీరమును భరించగలిగిన రూపములో (మేకులు కొట్టబడిన చేతులు

బహుశ అలాంటి బరువును భరించలేక పోవచ్చు), మరియు రక్త నాళములు పగిలి రక్తం కారకుండునట్టు తద్వార వెంటనే మరణం సంభవించకుండునట్టు అలా చేయబడింది. అలాగు నిందితుడు మరణించేలా అనేక దినములు వదలి పెట్టబడును.

యేసు విషయంలోనైతే, ఆయనకు మరణం అతి శీఘ్రముగా వచ్చింది (సువార్తల ప్రకారం దాదాపు సుమారు 6 గంటల్లోనే వచ్చింది). దీని ప్రకారము విశిదమయ్యే విషయమేమిటంటే, గుండెలో రక్తణాలాలు పగిలిపోవడం అయ్యివుంటుందని యోహాను 19:34లో చూడగలం: "సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను, వెంటనే రక్తమును నీళ్లును కారెను." "రక్తము మరియు నీరు" గురించి ప్రస్తావిస్తూ యేసు యొక్క మరణానికి కారణం, రక్తద్రావణం (serum) మరియు, రక్తణాలాలు వేరైపోవడంలో సంభవించింది అంటారు. ఆ తర్వాత ఆయన మరణం అతి త్వరగా రావటానికి కారణం ఆ సిలువ శిక్షకు ముందే ఆయన ఎంతగానో హింసించబడటానికి కారణం అంటారు. ఆ శ్రమలు మరణపర్చునంతంగా ఆయనను కృంగదీశాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు, ఆయన కొట్టబడిన కొరడా తోలు వార్లు చివర్లో (ఎముకలు మరియు గాజుముక్కలతో) అల్లిన కొరడాలు. ఆలాంటి కొరడాలతో కొట్టబడుతున్నప్పుడు ఆయన చర్మాన్ని ప్రతి దెబ్బకు చీల్చివేసేదిగా ఉంటుంది. కొంతమంది పురాతన వేదాంతులు యిలా వ్రాస్తున్నారు, ఖైదీలు కొరడాలతో కొట్టబడుతున్నప్పుడు ఆయన చర్మాన్ని ప్రతి దెబ్బకు చీల్చి వేసేదిగా ఉంటుంది. కొంతమంది పురాతన వేదాంతులు యిలా తెలియజేశారు, ఖైదీలు కొరడాలతో కొట్టబడుతున్నప్పుడు వారి దేహంలో అంతరంగిక భాగాలు బహిర్గతమైనవి. అందువల్ల కొరడాలతో కొట్టబడడం అనేది భయంకరమైన శిక్ష.

యేసుకు యిరువైపుల సిలువ వేయబడిన నేరస్థులు ఊపిరాడక మరణించారు, సహజంగా ఈ నేరస్థులను వారి మోకాళ్ళను వంచి కట్టడం మరియు వారి పాదాలకు సీలలతో కొట్టబడిగాని, లేదా త్రాళ్ళతో కొయ్యలకు కట్టబడిగాని శిక్షించడం జరుగుతుంది. అలాంట ప్పుడు వీరు కాళ్ళను వెనక్కు తన్నుచు గుండెలనిండ గాలినింపుకొని ఊపిరి పీల్చుకుంటు కొద్ది సమయమైన బ్రతకడానికి ప్రయత్నిస్తారు. యిలా గంటలకొలది తల్లడిల్లుచు, మరో ప్రక్క దేహమంత చేతులపై శరీర బారాన్ని మోస్తూ క్రిందకు కృంగినప్పుడు కాళ్ళ సీలలు గాయాలను మరి పెద్దగా చేస్తాయి. యోహాను 19:31–33 వాక్య భాగంల్లో ఈ సిలువ వేయబడినటువంటి నేరస్థుల కాళ్ళను విరగగొట్టి వాళ్ళ మరణాన్ని త్వరిత గతం చేయమని యూదుల అధికార్లు పిలాతును కోరినట్టుగా తెలియుచున్నది. అలా చేయడంవలన వారు పెంతెకొస్తు సబ్బాతు దినంవరకు సీలలు మీద ఉండకూడదని వారి ఉద్దేశం. అలా కాళ్ళు విరగొట్టటంవల్ల వారు ఊపిరి పీల్చే అవకాశం లేక కొద్ది క్షణాల్లో చావగలరని వారి భావన. యేసు యొక్క కాళ్ళను అదేవిధంగా విరగొట్టకుండ ఉండడానికి గలకారణం ఆయన అప్పటికే మరణించి ఉన్నాడని సైనికులు గ్రహించారు. యింతలో వారిలో ఒకడు ఆయన ప్రక్కలో బల్లెంతో పొడిచి నిర్ధారించారు.

## హేళన మరియు అవమానం

సిలువ శిక్ష అనేది కేవలం భౌతిక బాధ మాత్రమే కాక, సిగ్గు, హేళన, అవమానాలకు నిదర్శనం. రోమీయులు ఈ నేరస్థులను ఎంతగా హేళన చేసి వేడుకను కనపర్చాలనుకున్నారో దానంతటిని ఈ సిలువతోనే వ్యక్తపరుస్తున్నారు. అందుచేత ఈ సిలువ శిక్షను వారు ఆ పట్టణ

చివారుల్లో అన్ని రహదారులు కలిసే కూడికలలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంలో యేసు యొక్క సిలువ శిక్ష ఏ స్థానంలో జరిగిందోనని అనేకులు అభిప్రాయపడుతున్న దాన్ని మనం స్పష్టంగా గ్రహించలేక పోతున్నాము.

ఒక వ్యక్తి ఎందుకు శిక్షించబడ్డాడో అన్న కారణాన్ని, ఒక విలాస చెక్క పత్రంపై వ్రాసి ఆ నేరస్థున్ని తలపై కొయ్యకు బిగిస్తారు. అలాంటప్పుడు ఆ త్రోవలో వెళ్ళే ప్రజలు దాని చూచి ఆ శిక్ష ఎందుకు పడిందో అన్న విషయాన్ని గ్రాహ్యం చేసుకుంటారు, మరియు భవిష్యత్తుల్లో వారు కూడ అలాంటి శిక్షకు గురికాకుండ జాగ్రత్తవహిస్తారు. ఈ మూడు సువార్తల్లో "యూదుల రాజు" అన్న శాసనాన్ని యేసు సిలువకు కొట్టబడినట్లు వివరించబడింది. యోహాను 19:19–22 వచన భాగంల్లో హెబ్రీ భాషలో వ్రాయబడివున్నది (ఆ దినాల్లో పాలస్తీనాలో అరమిక్ భాష వాడుకలో ఉండేది) మరియు లాటీన్ భాష (అది రోమా రాజ్యపు అధికార భాష) మరియు గ్రీకు భాష (మధ్యధర ప్రాంతపు ప్రజలు సామాన్యంగా వాడుకలోనున్న భాష). ఈ శాసనం మూడు భాషల్లో వ్రాయబడిందో లేదో అన్న విషయం మనకు తెలియదు. పిలాతు మాత్రము అందరు చదువాలనే ఉద్దేశించాడు. యోహాను యిలా వ్రాస్తున్నాడు, ఆనాటి యూదులు ఈ విషయంలో అతను యూదుల రాజుగా చెప్పుకున్నాడన్నట్టు వ్రాయాలని పిలాతును కోరారు. అయితే పిలాతు తనకు యిష్టంలేని శిక్షను నిర్వహిస్తున్నాని గ్రహించినందువల్ల వారి సలహాలను నిరాకరించి, "నేను వ్రాయాలకున్నట్టుగా వ్రాశాను" అని వారిని గట్టిగా హెచ్చరించాడు (యోహాను 19:22). ఈ నాల్గు సువార్తల రచయితలు యేసు నిజముగా "యూదుల రాజే" అన్న విషయాన్ని ఈ శాసనం నిరూపన చేయాలని ఉద్దేశపూర్వకంగానే వ్రాసినట్టుంది.

ఈ సిలువ మరణం అనేది ఎంతో హీనాతి హీనమైనది మరియు అది ఎంతో భయంకరమైన నేరస్థులకు చెందుతుంది కాబట్టి, రోమా పట్టణ ప్రజలకు ఈ శిక్ష వెయ్యరు, (చరిత్రలో అక్కడ ఇక్కడ ఇలాంటి సంఘటనలు జరిగినప్పటికి), ఇది రోమా పట్టణ వాసియైన పౌలు సిలువ వేయుటకు బదులుగా ఎందుకు శిరశ్ఛేదం గావించబడ్డాడు అన్నదానికి ఆనవాలు.[1] మరియు పేతురు గలిలయలోని ప్రాంతపువాడు కాబట్టి సిలువ శిక్షకు గురి అయినాడు (పేతురు యొక్క మరణం గురించి యోహాను 21:18, 19 వచనాలలో వివరణ చూడగలం). సిలువమీద యేసు ఎలాంటి అవమానాన్ని, హేళనను సహించాడో అన్న దాన్ని గురించి ఈ విషయం మూల కారణం. దేవుడేర్పరుచుకొనినవాడు – మరియు ముఖ్యంగా తన్నుతాను రాజునని హర్షించుకునే యేసుకు యిలాంటి పరిస్థితి ఎందుకు ఎదురైంది? (మత్తయి 27:27–44; మార్కు 15:16–32; లూకా 23:32–38; ఫిలిప్పీయులకు 2:8; హెబ్రీయులకు 12:2 చూడు.)

పౌలు యేసుని గురించిన కథ వివరిస్తున్న ఆయన "సిలువ శిక్షను" గూర్చి ప్రస్తావించినప్పుడు వినేవారిలో అనేకులకు అది "ఆటంకంగా"[2] నిలిచింది (1 కొరింథీయులకు 1:23; గలతీయులకు 5:11). ఈ సందర్భంలో సిలువ గూర్చి "పాత కఠిన సిలువ" అని పాటలు పాడే మనకు క్రొత్తగా అనిపిస్తుంది కాని మరియు "క్రీస్తు సిలువయందు నేను అతిశయింతును" అనేది గ్రహించగలది. ఒక వ్యక్తి సిలువ ద్వారా విజయాన్ని పొందాడంటే అన్యులకు అది ఒక అర్థరహితంగా వినిపిస్తుంది. యూదుల ఆలోచన ప్రకారం యేసు యొక్క సిలువ మరణాన్ని చూచి ఆయన మెస్సీయ కాదని నిర్ణయించుకోవటం జరిగింది, ద్వితీయోపదేశకాండం 21:23

ప్రకారం మ్రాను మీద వ్రేలాడినవాడు శాపగ్రస్థుడు అని ఉన్నది. (యెహూషువ 8:29 చూడు, మ్రాను మీద వ్రేళాడబడినవారు ఓడింపుకు, అవమానానికి గురైనవారని తెలియుచున్నది.) దేవుని యొక్క మెస్సీయ అనబడేవాడు శాపగ్రస్థుడు కాదు సుమా! ఆది సంఘంలో సిలువ వేయబడిన, పునరుత్థానుడైన మెస్సీయను గురించి ప్రకటించారు, కాబట్టి అది వేదాంత పండితులలో గొప్ప సంచలనాన్ని కల్గించింది. పౌలు ఈ సమస్యను గలతీయులకు 3:13, 14లో ప్రస్తావించాడు, అతడు ద్వితీయోపదేశకాండము 21వ అధ్యాయంలోని శాపమును ఉల్లేఖించాడు. యిక్కడ పౌలు "[ధర్మశాస్త్రమును నెరవేర్చలేని అసమర్థతను తెలుపుతు; గలతీయులకు 3:10-12], మన నిమిత్తమం శాపగ్రస్థుడై క్రీస్తు మనలను ధర్మశాస్త్ర శాపము నుండి విడిపించెను" అని తెలిపాడు. పౌలు యేసు యొక్క శాపగ్రస్తమైన స్థితిని కాదనలేదు గాని, సిలువ మరణమునకు తనను తాను అప్పగించుకొనడం ద్వారా యేసు మన "శాపమును" తనమీద వేసుకొనెను.

## ప్రాముఖ్యం మరియు దోషం

1కొరింథీయులకు 1:18-25, సిలువ సందేశం పక్షమున వాదించుట, పౌలు తన నైపుణ్యాన్ని కనుపరచిన విషయాన్ని స్పష్టం చేస్తుంది. "సిలువనుగూర్చిన వార్త, నశించుచున్నవారికి వెఱ్ఱితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి" అని ఒప్పుకున్నాడు మరియు యూదులు "సూచనలు" కావాలని కోరినారు (అనగా యేసు యొక్క ఋజువు కోసం) గ్రీకులు "జ్ఞానం" ఎదురు చూచారు (అది వారికి వేదాంతపరమైనదిగా ఉండవచ్చును) – పౌలు "సిలువ వేయబడిన యేసును" ప్రకటించాడు. అవిశ్వాసులకు అర్థంకానప్పటికి దేవుడు తనను తన ప్రేమను తెలుసుకోగల్గింది కేవలం సిలువ ద్వారానే అన్న విషయాన్ని తెలుపుచున్నాడని పౌలు స్పష్టం చేశాడు. ఈ రోజులలో సిలువ అనేకులకు అడ్డంకుగా ఉన్నది, అది మొదటి శతాబ్దపు (క్రీ.శ.) క్రైస్తవులకు కూడ అడ్డంకుగానే ఉండెను. మానవుల గర్వానికి లేక హేతువుకు సువార్త అనేది ఎన్నటికి ఆమోదం కాదు; మనం పాపాన్ని గూర్చి గాని దాన్ని ఎలా తీసివేయాలో అన్న విషయాన్ని అంతగా ఆలోచించము.

## ముగింపు

మనకు యేసు మరణం గూర్చినటువంటి సంపూర్ణ సమాచారం ఈ రోమా విధానమైనటువంటి సిలువ శిక్ష వివరణతో మరియు పూర్వపు ప్రజలు, యూదులు, అన్యదనులు ఎలా గ్రాహ్యం చేసుకున్నారో అన్న విషయంతో నిలకడగా ఉంది. క్రొత్త నిబంధన రచయితలు ఎవరు కూడ యేసు యొక్క సిలువ శ్రమను గురించి అంత లోతుగా భావించలేదు: "ఆయనను సిలువ వేసిరి" అన్న మాటల ద్వారానే వివరించబడింది (మార్కు 15:24; చూడు మత్తయి 27:35; లూకా 23:33; యోహాను 19:18). అనేకులైన పురాతన రచయితలు ఈ సిలువ శిక్ష విషయాలను మాటిమాటికి నిరాకరిస్తూ అది అలా చేయటం సబబు కాదన్న విషయంతో యిది సరిపోతుంది. ఇది బహిరంగంగా సిలువ వేయడం ప్రేక్షకులందరు చూసే విధంగా ఉండేదని ఆ దినాల్లో సువార్త పాఠకులు గ్రహించేవారు. ఎవరైనా "సిలువను" గురించి ప్రస్తావించడం, అది గొప్ప విలువైన ఆభరణాలను, మందిర భవనాలను చూపించే విధంగా లేదని భావించేవారు. "సిలువ" అనేది కేవలం వారి మరణా

నికి సూచనగా ఉన్నదనే విషయం వారి మనసులలో స్థిరంగా నిలిచింది. ఒక వ్యక్తి ఎందుకు మరణించాడు? ఎందుకు అలా మరణించాడు? అన్న విషయాలే వారికి ప్రాముఖ్యమైన అంశం.

---

సూచనలు

[1]Eusebius *Church History* 2.25.5. [2]గ్రీకులో *skandalon* చిక్కుంచుట అని అర్థం. దోషమునకు కారణమును చూచించుటకు వాడబడింది. ఈ పదమునుండే ఆంగ్లములోని ''scandal'' అనే పదం వచ్చింది. యిది "సిలువను గూర్చిన నింద" అని పౌలు 1 కొరింథీయులకు 1:23 మరియు గలతీయులకు 5:11లోని వివరణను ఆధారము చేసుకొనిన పదం.